మంగళపల్లి నర్సరీ సందర్శన

నకిరేకల్, డిసెంబర్ 22 :మండలంలోని మంగళపల్లి గ్రామ పంచాయతీ నర్సరీని ఎంపీడీఓ రమేశ్ దీన్ దయాళ్ శుక్రవారం సందర్శించారు. నర్సరీలోని ప్రైమరీ బెడ్స్‌ను పరిశీలించారు. అనంతరం నర్సరీ పెంపకంపై సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట ఏపీఓ రమణయ్య, టెక్నికల్ అసిస్టెంట్ మేకల రాధాకిషన్, పంచాయతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రమాదేవి ఉన్నారు.

నకిరేకల్ : మంగళపల్లిలోని నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ రమేశ్‌దీన్ దయాళ్, ఏపీఓ రమణయ్య

నిత్యావసరాలు అందజేత

చౌటుప్పల్, డిసెంబర్ 22 చౌటుప్పల్ మున్సిపాలిటీపరిధిలోని లక్కారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం పెద్ద శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దాంతో శుక్రవారం ఆపార్టీ నాయకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారికి రూ.34వేల నగదు, నిత్యావసరాలు అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి నాయకులు గుండెబోయిన రవికుమార్, పాశం చిన్న శ్రీనివాస్, గొడుగు లక్ష్మయ్య పాల్గొన్నారు.

శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు నగదు, నిత్యావసరాలు అందజేస్తున్న నాయకులు

విద్యార్థులకు వైద్య పరీక్షలు

చౌటుప్పల్‌రూరల్, డిసెంబర్ 22 : మండలంలోని నేలపట్ల జడ్పీ, ప్రాథమిక, ఉన్నత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో నిర్వహించి మందులను, స్కూల్ బ్యాగ్‌లను, పాదరక్షలను అందించారు.ఈ కార్యక్రమంలో నేలపట్ల ఎంపీటీసీ తడక పారిజాతా మోహన్, డాక్టర్ హెమంత్, పరిశ్రమ అధికారి వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ, ఉపాధ్యాయులు, ఆసుపత్రి సిబ్బంది కలీల్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : జడ్పీ పాఠశాల విద్యార్థులకు పరీక్ష చేస్తున్న వైద్యాధికారి

ఆర్టీసీ కార్గోలో హమాలీల ఆక్రందన..!

(మొదటి పేజీ తరువాయి)

గిట్టడం లేదని వాపోతున్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా పార్సిల్ చార్జీలు పెంచాలని కోరుతున్నారు.

కుటుంబ నియంత్రణలో పురుషులు భాగస్వాములు కావాలి

- డీఎంహెచ్‌ఓ పరిపూర్ణచారి

వ్యాసెక్టమీ శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌ఓ పరిపూర్ణ చారి

చౌటుప్పల్, డిసెంబర్ 22 : కుటుంబ నియంత్రణలో పురుషులు భాగస్వాములు కావాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ పి.పరిపూర్ణచారి సూచించారు. చౌటుప్పల్ పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో వేసెక్టమీ (కుటుంబ నియంత్రణ) శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం ఈ ఆపరేషన్ దోహదపడుతున్నదని పేర్కొన్నారు. 5 నిమిషాల్లో చేసే ఆపరేషన్ అని ఆయన వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు యశోద, సుమన్ కళ్యాణ్, అలివేలు, కాటం రాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదు

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకన్నగౌడ్



శాలిగౌరారంలో మాట్లాడుతున్న వెంకన్నగౌడ్

శాలిగౌరారం, డిసెంబర్ 22: పదేండ్ల పదవి కాలంలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కే దక్కిందని, అలాంటి నేతను విమర్శించడం మానుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనంలో కిశోర్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేక 10 నెలల్లోనే మధ్యంతర ఎన్నికలు రావచ్చనే తన అభిప్రాయాన్ని మాత్రమే ఆయన ప్రస్తావించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. సమావేశంలో ఎంపీపీ గంట లక్ష్మమ్మ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్ రెడ్డి, గుండా శ్రీనివాస్, మామిడి సర్వయ్య, గుజిలాల్ శేఖర్‌బాబు, గంట శంకర్, చిర్రబోయిన శ్రీనివాస్, బట్ట వీరబాబు, పాక యాదయ్య, నగేశ్, పడాల అంతయ్య, బస్వ రాజు, మనోజ్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం



ఎన్నికైన నూతన కార్యవర్గం

చౌటుప్పల్, డిసెంబర్ 22 : చౌటుప్పల్ పట్టణంలోని 16వ వార్డులోని వినాయక నగర్, సాయిన గర్ కాలనీల కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. కాలనీల అధ్యక్షుడిగా కంభంపాటి నర్సింహాగౌడ్, ప్రధానకార్యదర్శిగా నోముల రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా సుర్వి కిరణ్ గౌడ్, కోశాధికారిగా పంతంగి సోమరాజు, కార్యదర్శిగా సంగెం స్వామి, సహాయ కార్యదర్శిగా ఎర్రోజు యజ్ఞమాచారి, సాంస్కృతిక కార్యదర్శిగా బడేటి లింగస్వామి గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా బొంగు స్వామి గౌడ్, గౌరవసలహాదారుడిగా దేశగోని శ్రీశైలం గౌడ్, సామకూర యాదయ్య, నిమ్మల అర్జున్ ఎన్నికయ్యారు.

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న శ్యాంసుందర్‌రావు

కేంద్ర పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలి

- బీజేపీ భువనగిరి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్

కట్టంగూర్, డిసెంబర్ 22: కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ భువనగిరి జిల్లా అధ్యక్షుడు, పార్లమెంట్ ఇన్‌చార్జి పీవీశ్యాంసుందర్ రావు అన్నారు. మండలంలోని పామనుగుండ్ల గ్రామంలో నియోజకవర్గ కో కన్వీనర్ మాధురి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ నియోజకర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, నియోజజకవర్గ ఇన్‌చార్జి నకిరేకంటి మొగిలయ్య, ఐతగోని అనిత, మండల వెంకన్న, గోలి ప్రభాకర్, ఏలూరి శ్యామ్, నాయకులు భాస్కర్‌రావు, నాయకులు పసుల సైదులు, పాదేరి వెంకట్‌రెడ్డి, ఓరుగంటి హరిబాబు, వినోద్ పాల్గొన్నారు.

చెన్నకేశవ ఆలయంలో కుంకుమార్చన

రామన్నపేట, డిసెంబర్ 22 : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో కుంకుమార్చన నిర్వహించారు. తెల్లవారుజామున నగర సంకీర్తన, భూదేవి అమ్మవారి పల్లకి సేవల అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాశురాలను పఠించారు. గోపిచార్యుల ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. మన్నారాయణ నామస్మరణంతో ప్రదక్షిణలు చేశారు. వేడులకల్లో ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్, సిందం లింగయ్య, శీల నాగబూషణం, దూశర్ల నరేందర్ రావు, కొంపెల్లి సత్తయ్య, లవణం నరేందర్, యశ్వంత్ పాల్గొన్నారు.

రామన్నపేట : ధనుర్మాస ఉత్సవాలకు మంగళహారతులతో వచ్చిన మహిళలు

రామన్నపేటలో కుంకుమార్చన పూజల్లో పాల్గొన్న భక్తులు

కంఠమహేశ్వర స్వామి ఆలయానికి శంకుస్థాపన

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 22 : మండలంలోని మల్లారెడ్డిగూడెం గ్రామంలో నిర్మిస్తున్న కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి జడ్పీటీసీ వీరమళ్ల భానుమతీ గౌడ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. దాతల సహకారంతో రూ.40 లక్షలతో ఆలయాన్ని నిర్మిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండ పద్మ, గౌడ సంఘం అధ్యక్షుడు పందుల వెంకటేశ్, నాయకులు వీరమళ్ల వెంకటేశ్, వార్డు సభ్యులు చంద్రశేఖర్, గ్రామస్తులు తెలిపారు.

సంస్థాన్ నారాయణపురం : కంఠమహేశ్వర స్వామి ఆలయానికి శంకుస్థాపన చేస్తున్న జడ్పీటీసీ వీరమళ్ల భానుమతీ గౌడ్

ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 22 : గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు చిలువేరు సైదులు అన్నారు. లేజర్ కంటి ఆసుపత్రి చౌటుప్పల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈశిబిరంలో 400 మందికి పరీక్షలు నిర్వహించి మందులు, అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో స్మార్ట్ పూర్ ఫౌండేషన్ మేనేజర్ వంశీ, వైద్య సిబ్బంది చంద్రశేఖర్, శ్రీకాంత్, రవికాంత్, సురేశ్,యశ్వంత్ పాల్గొన్నారు.

నారాయణపురం : మందులు అందజేస్తున్న కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకుడు సైదులు

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

నకిరేకల్, డిసెంబర్ 22 : క్రిస్మస్‌ను పురస్కరించుకుని లయన్స్ క్లబ్ నకిరేకల్ ఆధ్వర్యంలో లైఫ్ హిస్టరీ ఆఫ్ జీసస్ పై పట్టణంలోని సెయింట్ ఆన్స్ స్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రముఖ వైద్యుడు డాక్టర్ వీర బ్రహ్మం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. అంతకు ముందు కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, కార్యదర్శి అండెం వెంకటేశ్వర్లు, కోశాధికారి వరాకాంతం నారాయణరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నెమరగొమ్ముల సూర్యచంద్రరావు, డిస్ట్రిక్ కమిటీ చైర్మన్‌లు బొల్లం శోభాకృష్ణమూర్తి, రామ్మోహన్‌రావు, చర్చి ఫాదర్ జోసఫ్, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఎలిషా, సిస్టర్ జనని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నకిరేకల్ పట్టణంలోని సెయింట్ ఆన్స్ స్కూల్‌లో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు